# ప్రతిభచాటిన అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



రాజంపేట, మేజర్‌న్యూస్ః నెల్లూరు జిల్లాలోని వాకాడు మండలంలో ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 11వ తేది నిర్వహించబడిన జాతీయస్థాయి ప్రాజెక్టు ప్రదర్శన మెకోడియా మెకానికల్ విభాగంలో బిటెక్ మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న వై. శివ, సి. శశిదర్ రెడ్డి, బి. రంజిత్‌లు ప్రాజెక్టు డిజైన్ అండ్ ప్యాబ్రికేషన్ ఆఫ్ సోలార్ పవర్ పెస్టిసైడ్ స్ప్రేయర్ విత్ మల్టిపుల్ స్ప్రేయింగ్ నాజిల్స్ అలాంటి విత్ లైటింగ్‌కు ప్రథమ బహుమతి సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు సాధించిన యంత్రం పొలాల్లో పిచికారి చేయడానికి రైతులకు ఉపయోగపడుతుందని, అంతేకాకుండా ఈ యంత్రం సౌరశక్తితో పనిచేస్తుంద న్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. ప్రభాకరరావు, వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. వెంకటాచలపతి, ప్రాజెక్టు గైడ్ ఎన్. కీర్తి, ఉద్యాపకులు అభినందించారు.

సూర్య కడప
Tue, 14 March 2017
epaper.suryaa.com//c/17513631



FINAL YEAR STUDENTS DESIGN AND FABRICATED MOTORED BI-CYCLE, WHEEL CHAIR CUM STRUCTURE, WASHING MACHINE WORKS WITH PEDALLING ENERGY